## క్లుప్తంగా

### సచివాలయానికి వాటర్ కూలర్ బహూకరణ



వాటర్ కూలర్ అందజేస్తున్న దాత శ్రీనివాసులు

పొన్నలూరు: స్థానిక గ్రామ సచివాలయానికి దాత వెలగపూడి శ్రీనివాసులు రూ.10 వేల విలువైన వాటర్ కూలర్‌ను గురువారం ఎంపీడీఓ రత్నజ్యోతి చేతుల మీదగా బహూకరించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ.. సచివాలయానికి వచ్చే ప్రజలు తాగు నీటికి ఇబ్బంది పడకుండా వాటర్ కూలర్ బహూకరించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఈఓఆర్డీ నాగేశ్వరరావు, కార్యదర్శి ఇండ్లా హరినారాయణ, ఎం.శేషారెడ్డి పాల్గొన్నారు.

### ప్రభుత్వ ఆస్పత్రిలో మెరుగైన వైద్య సేవలు



పెదకండ్లగుంటలో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న సర్పంచ్, ఎంపీటీసీలు

కొండపి: ప్రభుత్వం వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్‌ల ద్వారా గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తోందని పెట్లూరు పీహెచ్‌సీ వైద్యాధికారి అనూష పేర్కొన్నారు. మండలంలోని పెదకండ్లగుంట గ్రామంలో గురువారం సర్పంచ్ బి.సత్యన్నారాయణ, ఎంపీటీసీ బి.సుబ్బారావుతో కలిసి ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. పలువురు రోగులకు డాక్టర్ అనూష వైద్య సేవలు అందించారు. ఒక్కో గ్రామాన్ని నెలలో రెండుసార్లు వైద్యులు సందర్శిస్తారని తెలిపారు. డాక్టర్ ప్రియాంక, సీహెచ్‌ఓ కృష్ణంరాజు, ఎంపీహెచ్ఎస్ కె.నరసింహం, వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

### పొగాకు గ్రేడింగ్‌లో జాగ్రత్తలు పాటించాలి

టంగుటూరు: రైతులు గ్రేడింగ్, క్యూరింగ్ సమయంలో జాగ్రత్తలు పాటించి అన్యపదార్థాలు లేని నాణ్యమైన బేళ్లు తీసుకొచ్చి గిట్టుబాటు ధర పొందాలని వేలం నిర్వహణాధికారి శ్రీనివాసరావు సూచించారు. స్థానిక పొగాకు వేలం కేంద్రానికి గురువారం చిరుకూరపాడు, పంగులూరిపాలెం గ్రామాల రైతులు 977 బేళ్లు తీసుకురాగా 903 కొనుగోలయ్యాయి. 74 బేళ్లను వ్యాపారులు తిరస్కరించారు. గరిష్ట ధర కేజీ రూ.200, కనిష్ట ధర రూ.160, సరాసరి ధర రూ.193.15 పలికింది.

### రేపు అభయ ఆంజనేయ స్వామి తిరునాళ్ల

మర్రిపూడి: మండలంలోని వల్లాయపాలెం పంచాయతీ నిర్మాపురం గ్రామ పరిధిలో కొలువై ఉన్న అభయాంజనేయస్వామి తిరునాళ్ల శనివారం వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు గురువారం తెలిపారు. తిరునాళ్ల సందర్భంగా ఆలయాన్ని సుందరంగా ముస్తాబు చేశారు. భక్తుల సౌకర్యార్థం ఆలయ ప్రాంగణంలో టెంట్లు, తాగునీరు, అన్నదానానికి ఏర్పాట్లు చేశారు. ఆలయ ఆవరణలో రెండు విద్యుత్ ప్రభలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

### 15న మండల సమావేశం

పామూరు: మండల సమావేశం ఈ నెల 15న ఎంపీపీ గంగసాని లక్ష్మి అధ్యక్షతన నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ వి.శ్రీనివాసులు తెలిపారు. సమావేశానికి జెడ్పీటీసీ, వైస్ ఎంపీపీలు, కోఆప్షన్ సభ్యుడు, ఎంపీటీసీలు, సర్పంచులు హాజరు కావాలన్నారు. అధికారులు పూర్తి సమాచారంతో సమావేశానికి హాజరు కావాలని కోరారు.

### తహసీల్దార్ బదిలీపై విషప్రచారం తగదు

టంగుటూరు: తహసీల్దార్ చిరంజీవి బదిలీతో కార్యాలయ సిబ్బంది సంబరాలు చేసుకుంటున్నారని ఓ పత్రిక(సాక్షి కాదు)లో ప్రచురించిన వార్తను తీవ్రంగా ఖండిస్తున్నట్లు వీఆర్వోల సంఘం నాయకులు తెలిపారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో వీఆర్వో సంఘం ఆధ్వర్యంలో గురువారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. భూముల రీసర్వేలో మండలాన్ని ముందంజలో ఉంచడంతోపాటు మండలంలోని రైతుల సమస్యల పరిష్కారానికి తహసీల్దార్ కృషి చేశారని పేర్కొన్నారు. తప్పుడు కథనాలు ప్రచురించడం తగదని హితవు పలికారు.వీఆర్వో సంఘం అధ్యక్షులు శివకుమార్, సెక్రటరీ జాలయ్య, చంద్రమౌళి, విజయ, వీఆర్వోలు పాల్గొన్నారు.

### నేడు పాకలలో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం

సింగరాయకొండ: మండలంలోని పాకల బస్టాండు సెంటర్‌లో గల కళ్యాణ మండపంలో శుక్రవారం ఉదయం 9 గంటలకు జగనన్నే మా భవిష్యత్తు, మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు మండల వైఎస్సార్ సీపీ కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు పాల్గొంటారని, కార్యక్రమ వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తారని నాయకులు తెలిపారు. ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# ఇంటి ముంగిటకే ఉచిత వైద్యం

- ఎమ్మెల్యే, టీటీడీ పాలకమండలి సభ్యుడు బుర్రా మధుసూదన్ యాదవ్



ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమ ప్రారంభంలో ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్

కనిగిరి రూరల్: ఇంటి ముంగిటకే ఉచిత వైద్యాన్ని అందించాలన్నదే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని ఎమ్మెల్యే, టీటీడీ పాలక మండలి సభ్యుడు బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో ఫ్యామిలీ ఫిజీషియన్– ఇంటి వద్దకే వైద్యం కార్యక్రమాన్ని గురువారం ప్రారంభిచంచారు. అనంతరం డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌ఓ కె.సృజన అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వం హయాంలో పేదలకు వైద్యం అందని ద్రాక్షలా మారిందని విమర్శించారు. ప్రస్తుతం ప్రతి ఇంటికి ఉచిత వైద్యం అందించేలా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంలో భాగంగా మంచంపై ఉన్న రోగుల ఇంటికి వైద్యులు వెళ్లి వైద్యసేవలు అందిస్తారన్నారు. ప్రతి మండలానికి కనీసం రెండు పీహెచ్‌సీలు, ప్రతి పీహెచ్‌సీలో ఇద్దరు డాక్టర్లు, ఒక 104 వాహనంతో అనుసంధానం చేశామన్నారు. అందరికీ మంచి ఆధునిక వైద్యం, ఉచితంగా అందించాలన్నదే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఉన్నత లక్ష్యమని కొనియాడారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్, వైస్ చైర్మన్లు మాణిక్యరావు, పులి శాంతి గోవర్ధన్‌రెడ్డి, ఎంపీపీ దంతులూరి ప్రకాశం, జెడ్పీటీసీ కస్తూరిరెడ్డి, ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సయ్యద్ అబ్దుల్ కలాం, పార్టీ పట్టణ అధ్యక్షుడు రంగనాయకులరెడ్డి, నక్కా రామకృష్ణ, బసిరెడ్డి పిచ్చిరెడ్డి, సర్పంచ్ పోతు వెంకట రమణారెడ్డి, సచివాలయ కన్వీనర్ వేల్పుల వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు పాల్గొన్నారు. అలాగే తక్కెళ్లపాడులోని వైఎస్సార్‌హెల్త్ క్లినిక్‌లో 104 వాహనాన్ని సర్పంచ్ పోతువెంకట రమణారెడ్డి, జెడ్పీటీసీ కస్తూరిరెడ్డి ప్రారంభించారు. డాక్టర్ తులసీదాస్ వైద్య సేవలు అందించారు.

పీసీపల్లి,(కనిగిరి రూరల్): పీసీపల్లి మండలం ముద్దపాడులో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌యాదవ్ గురువారం ప్రారంభించారు. వైఎస్సార్ హెల్త్‌క్లినిక్‌లో సర్పంచ్ అరుణా రాజశేఖర్‌రెడ్డి, ఎంపీటీసీ సీతారామిరెడ్డి ల చేతుల మీదుగా వైద్య సేవలను ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ అత్యాల జపన్య, జెడ్పీటీసీ లక్ష్మీకాంతంరెడ్డి, నాగిరెడ్డి మాలకొండారెడ్డి, నరసింహారెడ్డి, ఎస్ తిరుపాలు, సుదర్శన్, జి.బొర్రారెడ్డి, ఓకేరెడ్డి, సతీష్ చౌదరి, బి. కొండారెడ్డి, మహేష్ నాగ్, దత్తాత్రేయ, పరిమి వెంకట్రావ్, తిరుపతిరెడ్డి, డబ్బుకొట్టు రవీ, మేకల మాల్యాద్రి, నజీర్, విష్ణు, రమేష్, కృష్ణ, వెంకట్రావ్, కరీం పాల్గొన్నారు.

పామూరు: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమం ద్వారా మారుమూల ప్రాంతాల్లోని వారికి సైతం ఇంటివద్దకే మెరుగైన వైద్య సేవలు అందుతాయని జెడ్పీటీసీ చప్పిడి సుబ్బయ్య, వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగసాని హుసేన్‌రెడ్డి అన్నారు. మండలంలోని మోపాడులో గురువారం ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమం డాక్టర్ విజయ్‌కుమార్, డాక్టర్ హరిబాబు ఆధ్వర్యంలో నిర్వహించగా 104 వాహనాన్ని జెడ్పీటీసీ చప్పిడి సుబ్బయ్య, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి హుసేన్‌రెడ్డి ప్రారంభించారు. వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా నెలలో 24 రోజుల పాటు అన్ని గ్రామాల్లో 104 వాహనం ద్వారా సాధారణ వ్యాధులు బీపీ, సుగర్, ఇతర రక్త పరీక్షలు గ్రామస్థాయిలోనే నిర్వహిస్తామన్నారు. కో ఆప్షన్ నాయబ్‌రసూల్, మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, సర్పంచ్ చప్పిడి వరలక్ష్మి, మన్నేపల్లి విజయ్‌శేఖర్, ఆకుపాటి వెంకటేష్ గట్లా విజయభాస్కర్‌రెడ్డి, జి.వెంకటేశ్వరరెడ్డి, బద్దిపూడి మార్కు, గడ్డం నారాయణరెడ్డి, నీరుకట్టు నాయబ్‌రసూల్, సునీల్, ఖాదర్‌బాషా, సీహెచ్‌ఓ మురళి, హెచ్‌ఈ శ్రీధర్ నీలం వెంకటేశ్వర్లు, తాళ్ల నాగేశ్వరరావు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.



జెండా ఊపి 104 వాహనాన్ని ప్రారంభిస్తున్న జెడ్పీటీసీ, నాయకులు

# కన్వీనర్లు, గృహ సారథులు సైనికుల్లా పనిచేయాలి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్

- మా నమ్మకం నువ్వే జగన్ నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్

కనిగిరి రూరల్: ప్రతి ఇంటికి మా నమ్మకం నువ్వే జగన్ నినాదాన్ని తీసుకెళ్లాలని ఎమ్మెల్యే, టీటీడీ పాలక మండలి సభ్యుడు బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. స్థానిక వైఎస్సార్ భవన్‌లో గురువారం సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులకు జగనన్న కిట్లను అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌యాదవ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి వివరించి ఏ ఒక్క అర్హునికి అన్యాయం జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో ప్రతి ఇంటిలో ఎంత లబ్ధి చేకూరిందనేది క్షుణ్ణంగా వివరించాలన్నారు. సందర్శించిన ఇళ్లల్లో ప్రజలతో సంక్షేమ పథకాలపై చర్చించి జగనన్నే మా భవిష్యత్ పుస్తకంలో నమోదు చేయాలన్నారు. ప్రజాప్రతినిధులు, వైఎస్సార్ సీపీ నేతలు, వలంటీర్లు, గృహ సారథులు ఇంటింటికీ తిరిగి సమస్యలు తెలుసుకోవాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్, పార్టీ పట్టణ అధ్యక్షుడు రంగనాయకులరెడ్డి, సీహెచ్ సాల్మన్, పాపసాని కృష్ణారెడ్డి, నక్కా రామకృష్ణ, సచివాలయ టౌన్ కన్వీనర్ వేల్పుల వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్లు మాణిక్యరావు, పులి శాంతి గోవర్ధన్, కౌన్సిలర్లు, సచివాలయ కన్వీనర్లు తమ్మినేని సుజాత, దేవరాజ్, ఖాజామొహిద్దీన్, ప్యారిజాన్, అబ్రహాంలింకన్, జానీ, బొట్టు శ్రీను, రామనబోయిన శ్రీను, దాసరి మురళి, ఖాజా, షఫీ ఆజాద్, నజీర్, ఎస్‌డీ రసూల్, తిరుపతయ్య, డాక్టర్ రసూల్, పెన్నా ఏడుకొండలు, దశరథ, పిల్లి లక్ష్మీనారాయణరెడ్డి, అరుణోదర్, డి. చెంచులు, మన్సూర్ తదితరులు పాల్గొన్నారు.

# పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు



పథకాల బుక్‌లెట్ అందజేస్తున్న ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్

- ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్

పీసీపల్లి(కనిగిరి రూరల్): నవరత్నాల పథకాలతో ప్రతి ఇంట్లో సంక్షేమ కాంతులు విరజిల్లుతున్నాయని ఎమ్మెల్యే, టీటీడీ పాలక మండలి సభ్యుడు బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. పీసీపల్లి మండలం ముద్దపాడు సచివాలయం పరిధిలోని ముద్దపాడు, పాత ముద్దపాడు, వాకంవారిపల్లి, పెద్దన్నపల్లి, మర్రిగుంటపల్లి గ్రామాల్లో గురువారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ మాట్లాడుతూ కరోనా కష్టకాలంలో సైతం ఇచ్చిన హామీలను 90శాతం పైగా అమలు చేసిన ఘనత సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిదేనన్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో పార్టీలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందచేస్తున్నామన్నారు. టీడీపీ పాలనలో పచ్చచొక్కాల వారికే ప్రభుత్వ పథకాలు అందేవని గుర్తు చేశారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో అర్హతే ప్రామాణికంగా పథకలు అందచేస్తున్నట్లు వివరించారు. స్థానికులు పలు సమస్యలను ఎమ్మెల్యేకు వివరించారు. ఎమ్మెల్యే బుర్రా గడప గడపకు వెళ్లి సంక్షేమ పథకాల లబ్ధి బుక్‌లెట్‌ను అందచేశారు. తొలుత సర్పంచ్ అరుణారాజశేఖర్, మూలె రాజశేఖర్‌రెడ్డి, నాగిరెడ్డి, మాలకొండారెడ్డి, నరసింహారెడ్డి, తిరుపాలు, సుదర్శన్, స్థానిక నాయకులు స్వాగతం పలికి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీపీ అత్యాల జపన్య, జెడ్పీటీసీ లక్ష్మీ కాంతంరెడ్డి, మండల కన్వీనర్ జీ బొర్రారెడ్డి, ఓకేరెడ్డి, చెరుకూరి సతీష్ చౌదరి, భూమిరెడ్డి కొండారెడ్డి, మహేష్ నాగ్, మేకల మాల్యాద్రి, నజీర్, దత్తాత్రేయ, కరీం, ఏరువ నర్సింహ, పరిమి వెంకట్రావ్, ఎంపీటీసీ మూలే నారాయణరెడ్డి, డబ్బుకొట్టు రవి పాల్గొన్నారు.

# లక్ష్యాల సాధనకు కృషి చేయాలి



మాట్లాడుతున్న ఎంపీడీఓ టి సుకుమార్

వెలిగండ్ల: ప్రభుత్వ శాఖల అధికారులంతా పరస్పర సమన్వయంతో పనిచేసి లక్ష్యాలు సాధించాలని ఎంపీడీఓ టి.సుకుమార్ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం పలుశాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ టి.సుకుమార్ మాట్లాడుతూ విద్య, వైద్యం, గ్రామీణ నీటి పారుదల, విద్యుత్, ఐసీడీఎస్, ఉపాధి హామీ, ప్రజల ఆర్థిక స్థితిగతులను మెరుగుపరచడంలో సుస్థిరమైన, సమగ్రమైన అభివృద్ధి సాధించడంలో వంద శాతం ప్రగతి సాధించాలన్నారు. గ్రామ సచివాలయాల వారీగా లక్ష్యాలు ఏర్పరచుకొని మౌలిక వసతులు కల్పించాలన్నారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ పవన్, డాక్టర్ సునీత, ఎంఈఓ దాసుప్రసాద్, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

పామూరు: సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనపై సచివాలయ సిబ్బంది దృష్టి సారించాలని ఎంపీడీఓ ఊట్ల శ్రీనివాసులు అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ హాలులో గురువారం సుస్థిర అభివృద్ధి లక్ష్యాల ధన కార్యక్రమంపై ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ దర్భంగా ఎంపీడీఓ నివాసులు మాట్లాడుతూ ఆర్థిక అసమానతలు, తాగునీటి సమస్య, పరిసరాల పరిశుభ్రత, అందరికీ మెరుగైన ఆరోగ్యం, సంక్షేమ పథకాలు సక్రమంగా అందేలా సచివాలయ సిబ్బంది అంకితభావంతో పనిచేయాలన్నారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ జాన్‌పాల్‌రాజు, డాక్టర్ ఎం విజయశేఖర్, సీహెచ్‌ఓ మురళి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కె.దేవకృపావరం పాల్గొన్నారు.

హనుమంతునిపాడు: సుస్థిర లక్ష్య సాధనంలో భాగంగా గ్రామాలు, నగరాలు, పల్లెల్లో అభివృద్ధే లక్ష్యంగా పనిచేయాలని ఎంపీడీఓ జీవీ కృష్ణారావు అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమీక్షలో ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. తహసీల్దార్ ఎస్ హరిబాబు, ఈఓఆర్డీ షేక్ షరీఫ్, ఎంఈఓ పెద్దిరాజు, ఏఈ చెన్నకేశవులు, శ్రీకాంత్, డాక్టర్ సందీప్, ప్రతాపురెడ్డి, ఏపీఓ వెంకటేశ్వర్లు, కార్యదర్శులు పాల్గొన్నారు.

### 8న జిల్లా షూటింగ్ బాల్ ఎంపిక పోటీలు

టంగుటూరు: స్థానిక పురం సెంటర్లోని ఎలిమెంటరీ పాఠశాలలోఈ నెల 8న సీనియర్ షూటింగ్ బాల్ బాలబాలికల జట్ల ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ కార్యదర్శి వెంకటేష్ తెలిపారు. ఎంపికైన క్రీడాకారులు త్వరలో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి పోటీల్లో జిల్లా జట్టు తరపున ఆడతారన్నారు. వివరాలకు 8919036160ను సంప్రదించాలని సూచించారు.

### ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవం

పామూరు: బీజేపీ ఆవిర్భావ దినోత్సవాన్ని పార్టీ మండల అధ్యక్షుడు జాజం సుబ్బయ్య అధ్యక్షతన గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని పొట్టిశ్రీరాములు వీధిలో, బస్టాండ్ సమీపంలో పార్టీ జెండాను బీజేపీ కనిగిరి నియోజకవర్గ ఇన్‌చార్జ్ వెంకట రమణయ్య ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాసంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా ప్రధాని నరేంద్రమోదీ పాలన సాగుతోందన్నారు. కొత్తూరి హరగోపాల్, కొప్పరపు వెంకట సుబ్బారావు, మున్నీ, కోటా సురేష్, పందిటి శ్రీనివాసులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# హత్య చేసింది బాలుడా..?

- బైక్ కొనిస్తామని ఆశ చూపిన మృతురాలి అన్న
- తలపై మోది.. ఆపై గొంతు కోసి దారుణ హత్య
- హత్య పథక రచన ఓ మహిళ ఇంట్లో..



మృతురాలు సుశీల(ఫైల్)

కనిగిరి రూరల్: ఆస్తి కోసం చెల్లిని సుపారీ హత్య చేయించిన ఉదంతంలో కొత్త అంశాలు వెలుగులోకి వస్తున్నాయి. దీంతో పోలీసులు దర్యాప్తును ముమ్మరం చేశారు. అయితే పోలీసుల అదుపులో ఉన్న నిందితులు విచారణలో తెలిపిన వివరాల ప్రకారం కీలక సమాచారం, వ్యక్తుల కోసం కనిగిరి పోలీసులు విజయవాడకు వెళ్లినట్లు తెలిసింది.

**బైక్ కోసం..గొంతు కోశాడు.**

సుశీలను హత్య చేసింది 16–17 ఏళ్ల బాలుడిగా తెలుస్తోంది. విజయవాడ ఉయ్యూరు ప్రాంతంలోని ఆటోనగర్‌కు చెందిన బాలుడికి సుశీలను హత్య చేస్తే బైక్ ఇప్పిస్తామని చెప్పి తీసుకొచ్చినట్లు సమాచారం. విజయవాడ నుంచి నేరుగా కనిగిరికి తీసుకొచ్చి డిపో సమీప వీధిలో కారులో దించి ఇంటిని చూపించారు. దీంతో సాయంత్రం 4–5గంటల సమయంలో ఇల్లు అద్దెకు కావాలని మిద్దెపై ఇంట్లోకి తీసుకెళ్లి బలమైన వస్తువుతో తలపై మోది, మృతురాలు అపస్మారక స్థితిలోకి వెళ్లాక ఆపై గొంతుకోసి దారుణంగా హత్య చేసినట్లు తెలుస్తోంది. అయితే ఘనటలో బాలుడు ఒక్కడే పాల్గొన్నాడా..? లేక ఇంకా ఎవరైనా ఉన్నారా.. అన్న కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

**పథక రచన మహిళ ఇంట్లోనే..**

ఆస్తి కోసం చెల్లెలు సుశీలను హత్య చేయించేందుకు పన్నాగం పన్నింది కె.శ్రీను అయినా పథక రచన అంతా కొత్తపేటకు చెందిన ఓ ప్రైవేట్ మహిళా టీచర్ ఇంట్లోనే జరిగినట్లు పోలీసు ప్రాథమిక విచారణలో వెల్లడైనట్లు సమాచారం. గత 6 నెలలుగా హత్య ప్లాన్ జరుగుతున్నట్లు సమాచారం. ఈ మేరకు విజయవాడకు చెందిన యువకుడితో సన్నిహితం ఉన్న మహిళ ఈ పథకం వ్యూహంలో కీలకంగా ఉన్నట్లు తెలుస్తోంది. మృతురాలి అన్న శ్రీను వద్ద చేసుకున్న సుపారీ ఒప్పందం రూ.20లక్షల్లో విజయవాడ యువకుడికి సగం, మహిళకు సగం అన్నట్లు శ్రీను కాంట్రాక్ట్ కుదుర్చుకున్నట్లు పోలీసుల విచారణలో తెలిపినట్లు సమాచారం. కాగా విజయవాడకు చెందిన యువకుడు గతంలో విజయవాడకు చెందిన ఒక ముఠాతో కనిగిరిలో సుశీల హత్యకు రెక్కీ నిర్వహించినా.. అవకాశం కుదరక వెళ్లిపోయినట్లు ప్రచారంలో ఉంది. అయితే అప్పుడు సూత్రధారి శ్రీను పట్టణంలోని మహిళకు, విజయవాడకు చెందిన యువకుడికి రూ.35 వేలు అడ్వాన్స్‌గా ఇచ్చినట్లు తెలిసింది. శ్రీను వత్తిడి మేరకు విజయవాడకు చెందిన యువకుడు ఉయ్యూరు ఆటోనగర్ ప్రాంతానికి చెందిన బాలుడ్ని తీసుకొచ్చి మంగళవారం రాత్రి హత్య చేయించినట్లు పట్టణంలో జోరుగా ప్రచారం సాగుతుంది. నూతన సాంకేతిక పరిజ్ఞానంతో శ్రీను ఫోన్ పే ద్వారా జరిపిన లావాదేవీలతో హత్య జరిగిన గంటల్లోనే తక్షణం నిందితులను గుర్తించారు. అయితే హత్యలో నేరుగా పాల్గొన్నాడనే ఆరోపణలు వినవస్తున్న బాలుడ్ని చూసి పోలీసులు ఆశ్చర్యానికి గురైనట్లు తెలిసింది. పేద కుటుంబానికి చెందిన బాలుడు కేవలం బైక్ ఇస్తానంటే వచ్చి చంపానంటూ విచారణలో తెలిపినట్లు సమాచారం.

**విజయవాడకు కనిగిరి పోలీసులు.. ?**

ప్రధాన నిందితులందరినీ అదుపులోకి తీసుకుని విచారిస్తున్న పోలీసులు వారిచ్చిన సమాచారం మేరకు సమగ్ర దర్యాప్తుకు కనిగిరి పోలీసులు విజయవాడ వెళ్లినట్లు తెలిసింది. అయితే గతంలో రెక్కీ నిర్వహించిన ముఠా కోసం వెళ్లారా..? లేక సుశీలను హత్య చేసిన బాలుడి వయసు నిజనిర్ధారణకు ధృవీకరణ కోసం వెళ్లారా.. అనేది తెలియదు. ఏది ఏమైనా శుక్ర, శనివారాల్లో నిందితులను పోలీసులు ప్రవేశపెట్టే అవకాశం ఉంది.

# వేసవిలో నీటి సమస్య తలెత్తనీయొద్దు



మాట్లాడుతున్న ఎంపీపీ పటాపంజుల కోటేశ్వరమ్మ

టంగుటూరు: వేసవిలో తాగు నీటి సమస్య తలెత్తకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఎంపీపీ పటాపంజుల కోటేశ్వరమ్మ సూచించారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు ఆయా శాఖల అభివృద్ధి పనుల గురించి వివరించారు. టంగుటూరు ఎంపీటీసీ ప్రభుదాసు మాట్లాడుతూ.. టంగుటూరులో గత నాలుగు రోజులుగా ఉపాధి హామీ పనులు ఎందుకు నిలిపివేశారని ప్రశ్నించారు. మండలంలోని అన్ని గ్రామాల్లో కుక్కల బెడద అధికంగా ఉందని, తగు చర్యలు తీసుకోవాలన్నారు. మరమ్మతులకు గురైన బోర్లను యుద్ధ ప్రాతిపదికన బాగు చేయించాలని కోరారు. అకాల వర్షాల వల్ల పంటలు దెబ్బతిన్న రైతులకు నష్టపరిహారం అందించాలని వ్యవసాయ శాఖ అధికారులను కోరారు. కార్యక్రమంలో ఎంపీడీఓ అజిత, తహసీల్దార్ చిరంజీవి, వైస్ ఎంపీపీలు రావెళ్ల ప్రదీప్, దగ్గుమాటి సుమన్‌రెడ్డి, అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచులు పాల్గొన్నారు.

# సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు చేరుకోవాలి



మాట్లాడుతున్న తహసీల్దార్ సింగారావు

కొండపి: సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు నిర్దేశించుకుని పనిచేస్తే మెరుగైన సమాజం సాకారం అవుతుందని తహసీల్దార్ సింగారావు తెలిపారు. స్థానిక మండల అభివృద్ధి అధికారి కార్యాలయంలో కలెక్టర్ ఆదేశాల మేరకు గురువారం సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనకు సంబంధించి(ఎస్‌డీజీ) సచివాయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులకు ఎంపీడీఓ ఎల్ బ్రహ్మయ్య అధ్యక్షతన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. తహసీల్దార్ మాట్లాడుతూ.. పేదరిక నిర్మూల, ఆర్థిక అభివృద్ధి, మంచి ఆరోగ్యం, స్త్రీసమానత్వం, మంచి విద్య, అసమానతలను తగ్గించడం తదితర అంశాలకు సంబంధించి సాధించాల్సిన లక్ష్యాలను వివరించారు. ప్రజల సుస్థిర అభివృద్ధి లక్ష్య సాధన కోసం గ్రామాల్లో సిబ్బంది పనిచేయాలన్నారు. కార్యక్రమంలో పెట్లూరు పీహెచ్‌సీ డాక్టర్ అనూష, ఎస్సై రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఆలయ వార్షిక వేడుకలు



రామాలయంలో ప్రత్యేక పూజలు

పీసీపల్లి: మండల పరిధిలోని పెదబట్టుపల్లిలో రామాలయ వార్షిక వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. గురువారం వేదపండితుల మంత్రోచ్చరణల మధ్య దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. పూజల్లో వీరంరెడ్డి శివకొండారెడ్డి దంపతులు, మూలె రమణారెడ్డి దంపతులు పాల్గొన్నారు. శుక్రవారం స్వామి వార్లకు కల్యాణం నిర్వహించి భక్తులకు అన్నదానం చేస్తామని నిర్వాహకులు తెలిపారు.

### ప్రభుత్వ సేవలు మరింత చేరువ



భవనాల ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్

పీసీపల్లి(కనిగిరి రూరల్): ప్రభుత్వ సేవలను మరింత చేరువ చేసేందుకే గ్రామాల్లో సచివాలయాలను ఏర్పాటు చేశారని ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. పీసీపల్లి మండలం ముద్దపాడు పంచాయతీలో సుమారు రూ.కోటితో నిర్మించి సచివాలయ భవనం, ఆర్‌బీకే కేంద్రం, వైఎస్సార్ హెల్త్ విలేజ్ క్లీనిక్ సెంటర్ భవనాన్ని ఎమ్మెల్యే బుర్రా గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అరుణా రాజశేఖర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ సచివాలయ వ్యవస్థతో సుమారు 4 లక్షల మందికి నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించినట్లు చెప్పారు. ప్రజలకు చిన్న చిన్న పనులకు మండల కేంద్రాలకు వెళ్లకుండా తక్షణ పనులు చేయించుకునేందుకు సచివాలయాలు ఎంతగానో ఉపయోగ పడుతున్నాయని వివరించారు. తొలుత సర్పంచ్ అరుణా రాజశేఖర్, స్థానిక నాయకులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీపీ అత్యాల జపన్య, జెడ్పీటీసీ లక్ష్మీకాంతంరెడ్డి, ఎంపీటీసీ మూలే సీతా నారాయణరెడ్డి, జి.బొర్రారెడ్డి, మూలె రాజశేఖర్‌రెడ్డి, చెరుకూరి సతీష్‌చౌదరి, సానికొమ్ము విజయ భాస్కర్‌రెడ్డి, ఏరువ నర్సింహ తదితరులు పాల్గొన్నారు.